మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :335 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 05-05-2025 పేజీలు :8 వెల : 3 రూ




# భూభారతి లో

## ఫీజు మినహాయింపు ఉన్నట్లా? లేనట్లా?

- సీసీఎల్ఏ నుంచి విడుదల కాని ఉత్తర్వులు
- పైలట్ ప్రాజెక్టు మండలాల్లో గందరగోళం
- రేపటి నుంచి మరో 28 మండలాల్లో అమలు
- రేపు ఉత్తర్వులు వచ్చే అవకాశం!

హైదరాబాద్, మే 4 భూభారతి దరఖాస్తులకు ఫీజు మినహాయింపు ఉన్నట్లా? లేనట్లా? అనే గందరగోళం నెలకొంది. ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్న నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2లోగా పరిష్కరించాల్సి ఉండగా.. ఫీజు విషయంలో ఎటూ తేలక.. పలు చోట్ల డాక్యుమెంట్లు అప్‌లోడ్ అవ్వడం లేదని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. గత నెల 17న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ అంశంపై స్పష్టతనిచ్చారు. ఎలాంటి సేవారుసుం లేకుండానే.. ఉచితంగా సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. అయితే.. పైలట్ ప్రాజెక్టు మండలాల్లో కొన్నిచోట్ల ఫీజు చెల్లించకుండా దరఖాస్తుల అప్‌లోడ్‌కు వీలు కుదరడం లేదని రెవెన్యూ యంత్రాంగం చెప్పడం గమనార్హం..! ఫీజు మినహాయింపుపై అధికారికంగా ఉత్తర్వులు వచ్చాకే.. ఈ సమస్యకు పరిష్కారముంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.రేపటి నుంచి 28 మండలాల్లో.. రెండో దశలో భాగంగా ఈనెల 5వ తేదీ నుంచి 28 మండలాలను భూభారతి పరిధిలోకి తీసుకువస్తారు. ఆయా మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించి, దరఖాస్తులను స్వీకరిస్తారు. ముందు నుంచి ప్రభుత్వం సమస్యలను ఉచితంగానే పరిష్కరిస్తామని పేర్కొన్నా.. పైలట్ మండలాల మాదిరిగా ఇక్కడ కూడా దరఖాస్తులు అప్‌లోడ్ కాకపోతే మరింత గందరగోళం నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫీజు మినహాయింపు జీవో రానందున.. దరఖాస్తులను ఉచితంగా అప్‌లోడ్ చేయడం కుదరడం లేదని పలువురు డేటా ఎంట్రీ ఆపరేటర్లు చెబుతున్నారు. పైలట్ ప్రాజెక్టు తొలిదశ నాలుగు మండలాల్లో వచ్చిన 11,630 దరఖాస్తుల్లో.. పట్టాదార్ పాస్‌పుస్తకాల కోసం 3,446, సాదా బైనామాకు పరిష్కారం కోసం 2,796 అర్జీలు వచ్చినట్లు వివరిస్తున్నారు. ఇప్పటికే ఈ తరహా సేవలకు ఫీజులు ఉండడంతో.. ఉచితంగా అప్‌లోడ్ చేయడం సాధ్యం కావడం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో సీసీఎల్ఏ అధికారులు సోమవారం ఉత్తర్వులు ఇచ్చే అవకాశాలున్నాయి. ఆర్థికపరమైన అంశం కావడంతో ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవడంలో కాస్త ఆలస్యం జరిగినట్లు.. ఉత్తర్వులు రాగానే భూభారతి పోర్టల్‌లో మార్పులు చేస్తారని తెలుస్తోంది.

# మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు



ములుగు: మిస్ వరల్డ్ పోటీలకు అందాల తారలు రామప్పకు రాబోతున్నారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. ములుగు జిల్లాకు పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యత ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే ఇక్కడ మోడల్ బస్టాండ్ నిర్మిస్తున్నామని అన్నారు. నిధులు ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మంత్రి ప్రభాకర్, తాను అసెంబ్లీలో ఒకే బెంచ్‌లో కూర్చొంటామని అన్నారు. ఇవాళ(ఆదివారం)ములుగు జిల్లాలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. గట్టమ్మ ఆలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. రూ.5.11 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ బస్టాండ్ నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేశారు. అంతకుముందు గట్టమ్మ ఆలయంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పూజలు చేశారు.

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం



సూర్యాపేట : వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వంలో పెద్దపీట వేయబోతున్నామని అన్నారు. ఇవాళ(ఆదివారం) కోదాడ పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ... దేశంలో మొట్టమొదటిగా బీసీ కుల గణనను తెలంగాణ పూర్తి చేసిందని అన్నారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో చేసిన బీసీ కులగణనను కేంద్రం అవలంబిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీసీ చట్టం చేసింది కాంగ్రెస్ పార్టీనే, జనాభాకు అనుగుణంగా బీసీలకు న్యాయం చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.


2లో

# మరోసారి మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి హరీష్‌రావు



సంగారెడ్డి జిల్లా: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మరోసారి మానవత్వం చాటుకున్నారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ సమీపంలో ముంబై నేషనల్ హైవేపై లారీ బోల్తాపడటంతో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. అక్కడ ఉన్న పరిసరాలు భయాంకరంగా మారాయి. ప్రమాదం జరగడంతో క్షతగాత్రులు అర్తనాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఇదే సమయంలో జహీరాబాద్ పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు ఈ ప్రమాదాన్ని చూసి ఆగిపోయారు. ఒక్క క్షణం ఆగకుండా వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. తన పక్కన ఉన్న సిబ్బందిని, స్థానికులను అప్రమత్తం చేశారు. అప్పటికే గాయపడ్డవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వయంగా తన వాహనంలో క్షతగాత్రులను ఎక్కించి, చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి హరీష్‌రావు తరలించారు.

# రాజధాని నిర్మాణ పనులు వేగవంతం..



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున:ప్రారంభానికి కూటమి ప్రభుత్వం రెండు రోజుల క్రితం శ్రీకారం చుట్టింది. అమరావతి పర్యాటనలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అమరావతి నిర్మాణంలో అండగా ఉంటామని మోదీ హామీ ఇచ్చారు. దాంతో.. మోదీ టూర్ తర్వాత రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం పూర్తి కావడంతో రాజధాని పనులు పరుగులు తీయనున్నాయి. ఈ క్రమంలోనే.. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హై కోర్టు భవనాల తుది డిజైన్లపై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. తాజాగా.. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశం అయ్యారు. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పలు భవనాల డిజైన్లను మంత్రి నారాయణ, అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల

2లో

# బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్



కరీంనగర్: మావోయిస్టులపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. నక్సలైట్ల చేతిలో తుపాకులు ఉన్నాయని చెప్పారు. నిషేధిత సంస్థలతో తాము చర్చలు జరపమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు పోటీ పడి మరి నక్సలైట్లను సపోర్ట్ చేస్తున్నారని చెప్పారు. పోలీసులను, రిపోర్టర్లను చంపితే.. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు ఎందుకు మాట్లాడలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇవాళ (ఆదివారం)కరీంగనర్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే నక్సలైట్లను నిషేధించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ కుల గణనకు, కేంద్రం కుల గుణనకు

2లో

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

అలాగే కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెడ్లకుంట, శాంతినగర్, పాలేరు–మోతె ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులపై సమీక్షించారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంలోని ఎన్‌ఎస్పీ కాల్వలపై కూడా అధికారులతో మాట్లాడారు. అధికారుల పని తీరుపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్

అసలు పోలికే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేసిన సర్వే అంతా తప్పుల తడక అని విమర్శించారు. పహల్గాం సమస్యను శాంతి భద్రతల కోణంలో చూడాలని అన్నారు. హిందూ ముస్లిం కోణంలో అసలు చూడొద్దని బండి సంజయ్ కుమార్ తెలిపారూ కాగా.. కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ మధ్యలో ఉన్న కర్రెగుట్టల్లో ఎన్‌కౌంటర్లు చేస్తోంది. ఈ చర్యలను సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం శాంతి సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలని రేవంత్‌రెడ్డి, కేసీఆర్ కోరారు. ఈ మేరకు శాంతికమిటీతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరిపారు. అలాగే మాజీ మంత్రి జానారెడ్డితో సమావేశం అయి శాంతి చర్చల గురించి చర్చించారు. కేంద్ర కాంగ్రెస్ నేతలతో మాట్లాడి ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సానిటరీ ఇన్స్పెక్టర్ గా శ్రీనివాస్ కొండేటి

**ఘట్కేసర్ మే 5 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ ఘట్కేసర్ మున్సిపాలిటీలో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శ్రీను కొండేటి నీ జగిత్యాల మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆర్మూర్లో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేశారు.



# శ్వేతార్కలో ఘనంగా జరిగిన వసంతోచవల పూర్ణాహుతి





**కాజిపేట్ మే 4 నమస్తే హైదరాబాద్** స్వయంభూ శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు వసంతోత్సవాల హవన కార్యక్రమ పూర్ణాహుతి నిర్వహించడం జరిగింది బ్రహ్మశ్రీ దేవుని శశాంక్ శర్మ పిల్లలమర్రి మోహన కృష్ణ శర్మ శివ శ్రీనివాస్ శర్మ మరియు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్చకుల నడుమ ఈ యొక్క పూర్ణాహుతి క్రతువును నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మరియు దేవాలయ కార్యకర్తలు పలువురు భక్తులు పాల్గొని పునీతులయ్యారు మరియు ఐదు రోజులపాటుగా కలశలో స్థాపన చేసినటువంటి జలాలను భక్తులందరికీ అవభ్రుత స్నానం చేయించినారు మరియు భక్తులందరికీ వేద మహా ఆశీర్వచనం వేద పండితులు నిర్వహించారు అనంతరం భక్తులందరికీ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు అరుణాదేవి ఉమారాణి సుప్రజ సీనమ్మ రజిత కవిత విజయ కోటి నాగమణి నాగలక్ష్మి గౌతమ్ శ్రీకర్ పాక పవన్ పాక యశ్వంత్ పాక సాత్విక్ పాక అశోక్ తుమ్మ శ్రీనివాస్ వరికోల్ వీరేందర్ సాయిరాం వెంకట సాయి తేజ దేవులపల్లి సదానందం మైలవరపు శివరాం భాగ్యలక్ష్మి అనురాధ తదితరులు పాల్గొన్నారు

# రాజధాని నిర్మాణ పనులు వేగవంతం..

ప్రతినిధులు వివరించారు. ఇక.. 2014–2019 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం అమరావతిని రాజధానిగా నిర్ణయించింది. అక్కడ పలు భవనాల నిర్మాణ పనుల్ని మొదలు పెట్టింది. కొన్ని నిర్మాణాల పునాదుల కోసం భారీ గుంతలు తవ్వి పనులు మొదలు పెట్టారు.. ప్రధానంగా.. అమరావతిలో సచివాలయం ఐకానిక్ భవనాల కోసం అప్పుడే ర్యాఫ్ట్ ఫౌండేషన్ వేశారు. అయితే.. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడం.. మూడు రాజధానులు తెరపైకి రావడంతో అమరావతి పనులకు బ్రేకులు పడ్డాయి. ఈ క్రమంలో.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజధాని అమరావతి పనులు వేగవంతం చేస్తోంది. ఐకానిక్ భవనాల డిజైన్లను ఖరారు చేసి త్వరలోనే పూర్తిస్థాయి పనులు చేపట్టేందుకు కసరత్తు చేస్తోంది. టవర్ల నిర్మాణాన్ని కూడా రెండున్నర నుంచి మూడేళ్లలోపే పూర్తి చేసేందుకు సీఆర్‌డీఏ ప్లాన్ చేస్తోంది.

హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు..

ఏపీ రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతమవ్వడంపై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. కూటమి పార్టీలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రగతికి మద్దతుగా నిలుస్తామన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలు మరింత నమ్మకాన్ని నింపాయని నేతలతో చెప్పారు చంద్రబాబు. ప్రజలందరి భాగస్వామ్యంతోనే సభ సక్సెస్ అయిందన్నారు. సభ నిర్వహణకు సమస్త ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేసిందన్న ముఖ్యమంత్రి.. సమన్వయంతో పని చేశారంటూ మంత్రులు, ఎమ్మెల్యేలకు అభినందనలు తెలిపారు. అమరావతి ఆవశ్యకతను వివరించేందుకే ప్రధాని మోదీ చేతుల మీదుగా పనులు పున:ప్రారంభించామన్నారు. అమరావతి ఒక నగరం కాదు%ॅ% ఒక శక్తిగా మారుతుందన్న ప్రధాని మాటలు స్ఫూర్తిని నింపాయన్నారు.

రాష్ట్ర వృద్ధి రేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందని ప్రధాని చేసిన వ్యాఖ్యలు భవిష్యత్ రాజధానిని ఆవిష్కరించాయన్నారు సీఎం చంద్రబాబు. ప్రధాని మోదీ ప్రసంగం ప్రజల పట్ల ఉన్న అభిమానానికి, రాష్ట్రాభివృద్ధిపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచిందన్నారు చంద్రబాబు. మరోవైపు అమరావతి పునఃప్రారంభం కార్యక్రమంపై చంద్రబాబు ట్వీట్ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు చెప్పారు. ప్రజల సహకారం, కేంద్రం మద్దతు, పక్కా ప్రణాళికతో.. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తామన్నారు చంద్రబాబు..

# జన్మనిచ్చిన గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతా

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)**
తిరుమలగిరి మండల కేంద్రంలో
జన్మనిచ్చిన తాటిపాముల గ్రామ రుణాన్ని ఏనాడు మర్చిపోను అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామం లో 20 కోట్ల రూపాయలతో నిర్మించే యస్వంతపూర్ వాగుపై చెక్ డ్యామ్, రెండు వరసల వంతెన, 1 కోటి రూపాయలతో సిసి రోడ్లు,1 కోటి రూపాయలతో డ్రైనేజి నిర్మాణ పనులకి శంఖుస్థాపన కార్యక్రమం లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు వాగుపై 20 కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని, దేవాదుల చివరి ప్యాకెజ్ నుండి చెన్నూరు రిజర్వాయర్ నుండి సాగునీరు తాటిపాముల మీదుగా తిరుమలగిరి తరలిస్తామని తెలిపారు. నా చిన్నతనంలో ఆ వాగుపై ఆడుకున్నామని గత జ్ఞాపికలు గుర్తు చేశారు.నలమాద రాఘవరెడ్డి మానవడిగా ఈ గ్రామం లో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని 1 కోటి రూపాయలతో ఎంపిపిస్ పాఠశాల భవనం, 1 కోటి రూపాయలతో జడ్పీ హెచ్ ఎస్ భవనం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నా తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి పేరుమీద త్వరలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కొక్క మిషన్ 7000 రూపాయలు విలువ చేసే 600 కుట్టు మిషన్లు మహిళలకి ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. మరొక సారి గ్రామానికి వచ్చి గ్రామం అభివృద్ధిపై అందరితో మాట్లాడి గ్రామం అవసరాలు అన్ని తీర్చుతానని హామీ



ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తాటిపాముల గ్రామానికి చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అప్పుడు పైలెట్ ప్రాణాలను లెక్క చేయకుండా దేశ రక్షణ కొరకు పోరాడినాడు ఇప్పుడు రైతుల సంక్షేమం కోసం పంట కొరకు సాగు నీరు ఇచ్చే నీటిపారుదల శాఖ మంత్రిగా అలాగే పంట పండిన వడ్లు కొనే పౌర సరఫరాల శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తూ ప్రతి పేదోడి కంచంలో సన్న బియ్యం పెడుతున్నాడు.భారతదేశం లోనే తెలంగాణ రాష్ట్రము అత్యధికంగా వరి పంట పండించి రికార్డు సృష్టించిందని తెలిపారు. వానాకాలం 151 లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగి లో 127 లక్షల మెట్రిక్ టన్నులు పండించి రెండు సీజన్ లలో ప్రతి ఊరు ధాన్యం రాశులతో కళ కళ లాడిందని తెలిపారు. వరి పంట పడించటంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రథమ స్థానం లో ఉండి ప్రతి పేదోడి కంచంలో సన్నబియ్యం పెట్టి అన్నపూర్ణగా మారిందని తెలిపారు.తాటిపాముల రైతులకోసం నేడు చెక్ డ్యామ్ పనులకు శంఖుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని త్వరలో ఎస్ ఎల్ బి సి పూర్తి అయితే ఉమ్మడి నల్గొండ జిల్లా సస్యాశ్యామలం అవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమం లో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్ అగ్రికల్చర్ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సుధీర్ రెడ్డి,ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఇరిగేషన్ ఎస్ ఈ రమేష్ బాబు,ప్రజా ప్రతినిధులు,అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రజక సంఘం సభ్యులు

**బీబీనగర్ మే 5 (నమస్తే హైదరాబాద్)**
యాదాద్రి జిల్లా, బీబీనగర్ మండలం మక్తా అనంతరం గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ బుట్కూరి సత్తయ్య ఆధ్వర్యంలో 50 మంది రజక సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోటోళ్ళ శ్యామ్ గౌడ్ మరియు మండల పార్టీ అధ్యక్షులు సూరకంటి సత్తి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

రజక సంఘం సభ్యులను శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, సాయిలు , రాములు , బిక్షపతి , బాలయ్య , సుగుణందా , శ్రీశైలం , కృష్ణ , మహేష్, గణేష్, బుట్కూరి యాదయ్య ,తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాబోయిన కిలందర్, ధర్నాబోయిన జంగయ్య , బింగి ఐలయ్య యాదవ్ , బాలబోయిన బాలనర్సింహా, ధర్మబోయిన మహిపాల్, ఎలిమినేటి బస్వా రెడ్డి, గ్యార వెంకటేష్, శ్రీరామ్ జంగయ్య, ధర్నాబోయిన కిరణ్, బండ మీది వెంకటేష్ గౌడ్, కనకబోయిన నర్సింహా, బాల బోయిన మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు వర్మ , రవి, తదితరులు పాల్గొన్నారు..









# 1999-2000 సంవత్సర పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

## 25 సంవత్సరాల అనంతరం కలయిక అపూర్వం, అద్భుతం





ఘట్కేసర్, మే 04(నమస్తే హైదరాబాద్ ) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్, ఎదులాబాద్ గ్రామానికి చెందిన 1999-2000 సంవత్సర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు పోచారం మున్సిపాలిటీలోని అన్నోజిగూడ తులిప్స్ గ్రాండ్ హోటల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు.

ముందుగా గురువుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరిని ఒకరు పలకరించుకుంటూ సరదాగా, ఎంతో సంతోషంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను పూలమాల, శాలువాతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నతశిఖరాలకు ఎదిగి, ఉద్యోగాలల్లో, వ్యాపారాలల్లో స్థిరపడి ఎక్కడెక్కడో ఉంటూ ఈ రోజు ఆత్మీయ సమ్మేళనం ద్వారా అందరు ఒక చోటచేరి తమను ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పదవ తరగతి పూర్తి అయిన వెంటనే ఉపాధ్యాయులను మర్చిపోతున్న ఈ రోజులల్లో గత 25 సంవత్సరాల క్రితం విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు తమను ఇంతలా గౌరవించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గాయపడిన గీతా కార్మికుడికి పరామర్శ



హనుమకొండ, మే 4 ( నమస్తే హైదరాబాద్) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగర%శీ% గ్రామానికి చెందిన గౌడ సంఘం గీత కార్మికుడు గట్టు రవి గౌడ్ శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి కింద పడగా తోటి గీత కార్మికులు అతనిని హుటా హుటిన హనుమకొండ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రవి గౌడ్ ను ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆదివారం పరామర్శించి, మనోధైర్యాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన, మరణించిన గీతా కార్మికుల ఎక్స్గ్రేషియా లు త్వరగా అందించాలని, గీతా కార్మిక సంక్షేమ బడ్జెట్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరామర్శలో జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టు శ్రీధర్ గౌడ్, తోటి గీతా కార్మికులు దేశిని శ్రీనివాస్ గౌడ్, పూజారి బిక్షపతి గౌడ్, గోపాగోని విజేందర్ గౌడ్, బోడిగే సాంబయ్య గౌడ్, పులి చంద్రమొగిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగాదేవి కాటమరాజుల పండుగకు హాజరైన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవురుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ఘనంగా నిర్వహించిన గంగాదేవి కాటమరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు,యువత ఆధ్వర్యంలో పండుగను సంప్రదాయపూర్వకంగా దేవతల పూజలు ఊరేగింపు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ది కృష్ణమూర్తి గౌడు కు యాదవ కులస్తులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి నాయిని రాజేందర్ లకు పాలాభిషేకం చేసిన బాపూజీ నగర్ కాంగ్రెస్ నాయకులు





కాజీపేట్ మే 4 నమస్తే హైదరాబాద్ 47 వ డివిజన్ బాపూజీ నగర్ చౌరస్తాలో కేంద్ర జాతి గణన లో కుల గలన చేపట్టాలని మన నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి విషయంపై మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన కార్యక్రమాన్ని 45 రోజులలో సర్వే కంప్లీట్ చేయడం జరిగింది ఇట్టి విషయంపై కేంద్ర ప్రభుత్వము దిగివచ్చి రాహుల్ గాంధీ డిమాండ్కు సానుకూలంగా స్పందించడం జరిగింది ఇట్టి విషయంపై 47 డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మైసారపు సిరి ల్ లారెన్స్ ఇప్ప శ్రీకాంత్ దొంగల కుమారస్వామి మహమ్మద్ అలీ భాయ్ తిరుపతి శ్రీనివాస్ భాను దార్ల రాజ్ కుమార్ బిడారి రాజేందర్ భద్రయ్య సల్లూరి నాగేష్ డిసి మౌళి వెంకటేష్ ఇమామ్ గడప శ్రీనివాస్ సారయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

# గంగాదేవి కాటమరాజుల పండుగ కు హాజరైన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

## భారీ ఎత్తున ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ):దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని గంగాదేవి కాటమరాజుల పండగ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి హాజరైనారు డప్పు చప్పులతో కోలాటంతో మహిళలు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. ఝాన్సీ రెడ్డి గంప ఎత్తుకొని గంగాదేవి కాటమరాజుల పండగ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి బోనం ఎత్తుకొని దేవతలకు సమర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ





రెడ్డి మాట్లాడుతూ. కడవెండి గ్రామంలో గంగాదేవి కాటమరాజుల పండగ సంస్కృతి సంప్రదాయంగా జరిపినందుకు చాలా సంతోషకరమన్నారు. అనంతరం గ్రామ అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉంటామని తెలిపారు. గ్రామంలో రహదారులు తాగునీటి సమస్యలు విద్య ఆరోగ్య రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కడవెండి అంటేనే పోరాటాల గడ్డ అని కడవెండిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం ఝాన్సీ రెడ్డికి గ్రామస్తులు శాలువా కప్పి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం తేవాలి

కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చే సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. బాలాజీనగర్ పీఎసఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే కేంద్రం, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే చిలుకూరు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యంలో తాలు, గడ్డి లేకుండా తేమ శాతం 17 శాతం ఉండేలా నాణ్యమైన ధాన్యం తీసుకొస్తే వెంటనే కాంటా వేసి మిల్లులకు తరలిస్తారని తెలిపారు. గన్నీ సంచులు, లారీల సమస్యల, హమాలీల కొరత గురించి ఆరా తీశారు. లారీలు, హమాలీలు, గన్నీ సంచుల సమస్య లేదని కమిషనర్‌కు తెలిపారు.

## గంగాదేవి, కాటమరాజుల పండుగకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ఆదివారం గంగాదేవి కాటమరాజుల పండగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరైనారు డప్పు చప్పులతో కోలాటాలతో మహిళలు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బోనం అలంకరించి బోనం ఎత్తి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ గంగాదేవి కాటమరాజుల పండుగ నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఇంత పెద్ద ఎత్తున పండగ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ దేవతలు గ్రామ ప్రజలకు ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటి పెల్లి మహేష్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ కి పద్మభూషణుడికి పౌర సన్మాన సభ





నమస్తే హైదరాబాద్ : హిందూపురం శాసనసభ్యులు మరియు నటసింహం నందమూరి బాలకృష్ణ కి కేంద్ర ప్రభుత్వం నుండి ఇటీవల పద్మభూషణ్ అవార్డు రాగ ఆదివారం హిందూపురం పట్టణంలో ఎంజైమ్.మైదానంలో ఏర్పాటుచేసిన పౌర సత్కారం సభలో పాల్గొని పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ .అనంతరం బాలకృష్ణ ని ఉద్దేశించి ప్రసంగించిన మంత్రి సవితమ్మ .ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు,ఎంపీ లు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఫాన్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## చిన్నమడూరు గ్రామపంచాయతీ వద్ద ధర్నా నిర్వహించిన గ్రామ ప్రజలు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని రాంబోజి గూడెం శివారులో ఏర్పాటు చేయాలనుకున్న 132 కెవి సబ్ స్టేషన్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు అడ్వకేట్ ఎండి సాధిక్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఈ రెంటి విజయ్ మాదిగ మాట్లాడుతూ. పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అస్సయిండు భూములను తీసుకునే హక్కు ఎవరికీ లేదని దళితుల భూములు దళితులకే వస్తాయని ఎవరు ఆందోళన పడనవసరం లేదని తెలియజేశారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఈరెంటి విజయ్ మాదిగ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా జనగామ జిల్లా ఇన్చార్జి కన్నారపు పరుశురాములు, జస్టీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొమ్ముల సురేందర్, చిన్నమడూరు గ్రామ దళిత నాయకులు మేడ సోమనర్సయ్య, పాలడుగు యాదగిరి, దుబ్బాక శ్రీనివాస్, తదితరులు,పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి...

### ప్రజాసంఘాలు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం




నమస్తే హైదరాబాద్ : -ఈ సమావేశంలో మధ్యభారత దేశంలోని దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసులపై జరుగుతున్న మరణ హెూమాన్ని దాడిని నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తున్నాం గత పది రోజులుగా కర్రెగుట్టలో మావోయిస్టులు ఉన్నారఅనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల బలగాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న. బలగాలను నిలిపివేస్తూ వెంటనే వెనక్కి పంపాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. తన దేశ పౌరుల పైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని అలాగే దేశ సరిహద్దులో ఉండాల్సినటువంటి సైనికులు




దండకారణ్యంలో ఆదివాసులపై యుద్ధం చేయడం ఆ ప్రజాస్వామికం మరో ప్రక్క ప్రభుత్వంలో శాంతి చర్చలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించారు కానీ ప్రభుత్వం వైపు నుంచి సానుకూలమైన స్పందన రాకపోవడం వెనుక అడవులలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి కంపెనీలకు అప్పగించడానికి అడ్డంకి గా ఉన్న మావోయిస్టులను రూపుమాపి విచ్చలవిడిగా కార్పొరేట్ కంపెనీ అడవులను ధ్వంసం చేయడం ద్వారా పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజలు రోగాల బారినపడి ప్రజలు జీవించే హక్కుకు భంగం కలగకుండా సమస్యను శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కారం చూపడానికి మానవత దృక్పథంతొ పనిచేయాలని కోరుతూ .చెట్లను నరికితే మనిషిని హత్య చేసినట్లు అని సుప్రీంకోర్టు చెప్పింది మూగజీవాలను హింసించరాదని చట్టం ఉంది .గోహత్య చేయడం నేరమని చెప్తే బిజెపి మనుషులను చంపే చట్టం మీకు ఎక్కడిదని కేంద్ర ప్రభుత్వాన్ని సమావేశంలో ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోఎండి సుభాన్ .పౌర హక్కుల సంఘం. జి గోపాల్ తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. మధుసూదన్ బాబు న్యాయవాదిగోపాలరావు రైతు సంఘం.శంకర ప్రభాకర్ రాష్ట్ర కో కన్వీనర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ఆంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి సిపిఎం జిల్లా కార్యదర్శి .నాగర్ దొడ్డి వెంకటరా ములు టిఆర్ఎస్ నాయకులు వాల్మీకి బహుజన రాజ్యసమితి జయమ్మ చైతన్యమహిళా సంఘం జిల్లా కార్యదర్శి .జమ్మిచేడు కార్తీక్ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి .బీరెల్లి దానయ్య పి వై ఎల్ గంజిపేట రాజు టిఆర్ఎస్ నాయకులు కురువ పల్లయ్య టిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు.పౌరహక్కుల సంఘం రామరాజు రైతాంగ సమితి.

## మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదు కేంద్ర మంత్రి బండి సంజయ్ ..



నమస్తే హైదరాబాద్ : కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు."తుపాకీతో అమాయకులను చంపేవారితో చర్చలు ఉండవు. మావోయిస్టులతో ఇక మాటల్లేవ్.. మాట్లాడుకోడాల్లేవ్. వారిపై నిషేధం విధించింది కాంగ్రెస్సే. మావోయిస్టులు.. పలు పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. ఇన్ఫార్మర్ల పేరుతో గిరిజనులను అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారు. ఎన్నో గిరిజనుల కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారు. తుపాకీ వదిలిపెట్టేవరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు. పాస్పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై తన వైఖరి ఏమిటో కాంగ్రెస్ పార్టీ చెప్పాలి" అని బండి సంజయ్ అన్నారు.

## ఆలస్యంగా రావడంతో ఓ విద్యార్థిని పరీక్ష రాయలేకపోయింది..



నమస్తే హైదరాబాద్ : కరీంనగర్: నీట్ పరీక్షకు 3 నిమిషాలు ఆలస్యంగా రావడంతో ఓ విద్యార్థిని పరీక్ష రాయలేకపోయింది. ఆమె తల్లి ఎంత బతిమిలాడినా పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతించలేదు. తన కుమార్తెను పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఎంతగా ప్రాధేయపడినా అధికారులు అంగీకరించకపోవడంతో విద్యార్థిని తల్లి కన్నీరుమున్నీరయ్యారు. కరీంనగర్లోని మహిళల డిగ్రీ, పీజీ కళాశాలలో నీట్ పరీక్ష రాసేందుకు వేములవాడ నుంచి తన తల్లితో విద్యార్థిని బయల్దేరింది. 3 నిమిషాలు ఆలస్యంగా పరీక్ష కేంద్రానికి చేరుకుంది. విషయాన్ని అక్కడి అధికారులకు చెప్పి బతిమిలాడినా వారు కనికరించలేదు. కూలీ పని చేసి, తన పుస్తెలతాడు పెట్టి లోన్ తీసుకొని తన కుమార్తెను లాంగ్టర్మ్ కోచింగ్కు పంపించానని.. ఒక మంచి హోదాలో చూస్తానని కలలు కన్నానని.. కానీ దురదృష్టవశాత్తూ ఆశలన్నీ అడియాశలయ్యాయని ఆ తల్లి విలపించిన తీరు కలచివేసింది.


# స్థానికంగా ఉండని వారికి అధ్యక్ష పదవి, ఇది ఎక్కడి న్యాయం.

## అధిష్టానం న్యాయం చేయాలి...



నమస్తే హైదరాబాద్ : మండలం బిజెపి అధ్యక్ష పదవి స్థానికంగా ఉండని, నిన్న మొన్న వచ్చిన కొత్తవారికి అధ్యక్ష పదవి ఎలా ఎంపిక చేస్తారని మండల బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అవిశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం బిజెపి కార్యకర్తలు, సీనియర్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏకపక్షంగా ఎక్కడో కూర్చుని కార్యకర్తల అభిప్రాయాలు, సీనియర్ నాయకుల సూచనలు తీసుకోకుండా బిజెపి అధ్యక్ష, పదవి ఎలా ఎంపిక చేస్తారని, ఎవరికి పరిచయం లేని వ్యక్తి, పార్టీలో కొత్తగా చేరిన వ్యక్తిని ఎంపిక చేసి, బూత్ స్థాయి, పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అవర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలను అధిష్టానం మరవడం అన్యాయం అన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలు కలిగిన పార్టీ అయినప్పటికీ, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా చేస్తున్నారని, అనుభవం లేని వ్యక్తికి బాధ్యతలు ఇవ్వడం వల్ల పార్టీ నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నియామకంపై జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులు చొరవ చూపి అందరికీ ఆమోదయోగ్యం కలిగిన, నాయకున్ని ఎంపిక చేయాలని కార్యకర్తల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవాలని లేనిపక్షంలో పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు పార్టీకి దూరమయ్యేలా ఉన్నారని, పార్టీకి నష్టం కలగకుండా మండల అధ్యక్షుని విషయంలో పునరాలోచించాలని మండల సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, మందాపూర్ కృష్ణ, బిజెపి బూత్అధ్యక్షులు శంకర్, నరేందర్, శ్రీకాంత్, గణపతి నాయక్, రజనీకాంత్, శ్రీకాంత్, జైపాల్, మల్లికార్జున్, మారుతి, మహేష్ తదితరులు ఉన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బీజని బాల్ రాజు ఘట్కేసర్ ఎన్ఎఫ్సిసి నగర్ లో నిర్మించుకున్న నూతన గృహప్రవేశానికి ఆదివారం ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ హాజరయ్యారు. బూడిద బిక్షమయ్యగౌడ్ ఈ సందర్భంగా బీజని బాల్ రాజు కు శుభాభినందనలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




నమస్తే హైదరాబాద్ :
భువనగిరి,పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్,కళాశాల లో 2003-2004,బ్యాచ్ లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న, అధ్యాపకులు నాగయ్య, బి,ఎన్,రెడ్డి లు,మాట్లాడుతూ,గురువుల మాటలు విని ఆ రోజు చక్కగా చదువుకున్న విద్యార్థులు,నేడు వివిధ,రంగాలలో స్థిర పడి హాయిగా బ్రతుకుతున్నారని,10మందికి జీవనోపాధి కల్పిస్తున్నారని అన్నారు.అదే విధంగా ఆ నాడు విద్యార్థుల కు చదువుతో పాటు సమాజం,పట్ల కూడ అవగాహన కల్పించి,ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడాలని చెప్పడం జరిగిందని.ఈరోజు మా విద్యార్థులు తమకు తోచిన సహాయాన్ని అందిస్తూ అందరి మా నాన్నలు పొందుతున్నారని ఈరోజు మా విద్యార్థులను చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని,గర్వం గా ఉందని అన్నారు.అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి ఎండి అబ్దుల్ అలీం మాట్లాడుతూ మేము పాఠశాలలో చదువుకున్న రోజుల్లో,మా ఉపాధ్యాయులు చదువుతో పాటు, మమ్మల్ని,దండించి సరైన మార్గంలో నడిపారని అన్నారు.ఆ నాడు మా గురువుల మాటలు వినకపోతే ప్రస్తుత,సమాజంలో మా పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారయ్యేదని అన్నారు.ఏదేమైనా ఆ నాటి గురువులు మాకు విద్య బుద్ధులు నేర్పించి సరైన మార్గం లో నడిపించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఇప్పటి విద్యార్థులు గురువులు ఒక్క మాట అనగానే తల్లిదండ్రులకు చెప్పడం, ఎదురు తిరగడం పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం వంటివి చేస్తూ తమ జీవితాన్ని సర్వ నాశనం చేసుకుంటున్నారని. అన్నారు. అలా కాకుండా గురువుల మాటలు విని తమ చదువు మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు స్థిరపడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కోటయ్య,ప్రసాద్ వెంకట్ రెడ్డి,పూర్వ విద్యార్థులు శేషు,కృష్ణ,వెంకటేష్,పూర్ణ చందర్,ప్రదీప్,విజయ్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరు కృషిచేయాలి




నమస్తే హైదరాబాద్ : రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మెన్ భీమా నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర నిర్వహించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్ రాజ్ , బత్తినిసహదేవ్ గౌడ్, బోళ్ల శ్రీనివాస్, కాసుల వెంకన్న గౌడ్, చిలుకూరి సత్తిరెడ్డి, కొండూరు సాయి,బత్తిని వరుణ్, దేశిరెడ్డి వీరారెడ్డి, నిమ్మల కృష్ణ, నిమ్మల వెంకటేష్, బుంగబట్ల మచ్చ గిరి, సంతోషి రెడ్డి, కనకబోయిన ప్రసాద్, బుంగభట్ల రాములు, నిమ్మల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో గుడిహత్నూర్ మండల టాపర్ గా నిలిచిన దోమకొండ శ్రీధర్ ని సన్మానించిన రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు



నమస్తే హైదరాబాద్ :
ప్రతి విద్యార్థికీ ప్రోత్సాహం అనేది ఎంతో బలాన్ని ఇస్తుందని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో గుడిహత్నూర్ మండలం డోంగర్ గావ్ కు చెందిన తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థి దోమకొండ శ్రీధర్ మండల టాపర్ గా రాణించిన సందర్భంగా ఈరోజు శ్రీధర్ కు అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించి,సర్టిఫికెట్ లు భద్ర పరిచే ఫైల్ బహుకరించారు. ఈ సందర్భంగా ఉపారపు సత్యరాజ్ మాట్లాడుతూ.. పది ఫలితల్లో మండలం లోనే శ్రీధర్ ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని అన్నారు.చదువుకి మించిన ఆస్తి లేదని పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నత చదువులు చదివే అవకాశం విద్యార్థులకు ఉన్నదన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని ఆయన అన్నారు.రాబోయే ఉన్నత చదువుల్లో కూడా అత్యున్నత ప్రతిభను కనబరిచి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలనికోరారు.. కార్యక్రమం లో సొసైటీ సభ్యులు మదినే రాహుల్,చంద్ర శేఖర్ %దీ=చా% నాయకులు రంగు శ్రీనివాస్ గౌడ్ దోమకొండ సుధాకర్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు పనులు పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి



నమస్తే హైదరాబాద్ : నియోజకవర్గం సబితా ఇంద్రారెడ్డి గారి కృషితో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేయించిన 2 కోట్ల 40 లక్షల రూపాయలతో కందుకూరు మండలం పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామం నుండి తిమ్మాపురం గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు లిశ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి ఈ. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ విజయేందర్ రెడ్డి,మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డైరెక్టర్ పొట్టి ఆనంద్,మాజీ డైరెక్టర్లు దేవిలాల్ నాయక్,సామ ప్రకాష్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,మాజీ సర్పంచులు దేవేందర్,జంగయ్య,నవీన్ కుమార్, ప్రశాంత్ చారి,అఖిల్,ముఖిం,గణేష్ గౌడ్,రాఘవేందర్ గౌడ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆద్య డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



నమస్తే హైదరాబాద్ :
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆద్య డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటకొండూర్ మండల పరిధిలో గల ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. అనంతరం డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు కె శ్రీకర్,హరీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియా విద్యార్థి ఆర్మీలో ఎంపిక



నమస్తే హైదరాబాద్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియా లో బి ఏ హెచ్ పి పి ద్వితీయ సంవత్సరం చదువుతున్న .కోల వంశీ అగ్ని వీర సెలక్షన్లో ఎంపికై మహారాష్ట్ర ఆర్మూర్ క్రాప్ శిక్షణ కేంద్రంలో .శిక్షణ తీసుకుంటున్నటువంటి తమ కళాశాల విద్యార్థి నీ ప్రిన్సిపాల్ గన్ శ్యామ్ మా కళాశాలకు చెందిన విద్యార్థి ఆర్మీ సెలక్షన్ ఎంపిక కావడం తమ కళాశాలకు గర్వకారణం అని పేర్కొన్నారు. మరియు అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# మా ప్లాట్ల లోకి వెళ్లే రోడ్డు మాకు అప్పగించాలి... ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగులు...

నమస్తే హైదరాబాద్ : శంకర్ పల్లి - సంగారెడ్డి వెళ్లే రోడ్డు నుంచి మా ప్లాట్ల లోకి వెళ్లే రోడ్డును మాకు అప్పగించాలని ఎద్దు మైలారం ఆయుధ కర్మాగారం ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు ఆదివారం ప్లాట్ల వద్ద సమావేశమై విలేకరుల ముందు తమ గోడు వినిపించారు. శంకర్ ప ల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్ గ్రామ పరిధిలోకి వచ్చే సర్వే నంబర్ 51 లో 3 ఎకరాల 81/2 గుంటల భూమిని 1989లో కొనుగోలు చేసి చేవెళ్ల రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకున్నాము. తదనంతరం ప్లాట్లు చేసుకుని సింగపూర్ గ్రామపంచాయతీ లేఅవుట్ ఆమోదం మేరకు 58 మందికి ప్లాట్లు ఉన్నాయి. ఆ ప్లాట్ లలోకి వెళ్లాలంటే శంకర్ పల్లి నుంచి సంగారెడ్డి వెళ్లే మెయిన్ రోడ్డు నుంచి సర్వే నంబర్ 51 లోని మా ప్లాట్ల వరకు 30 ఫీట్ల రోడ్డు ఉంది. లేఅవుట్ లో కూడా 30 ఫీట్ల రోడ్డు ఉందని చూపించారు. లేఅవుట్ ఆధారంగానే ప్లాట్లు కొనుగోలు చేశాము. తమ ప్లాట్ల లోకి వెళ్లే 30 ఫీట్ల రోడ్డు ను కొంతమంది ఆక్రమించి కబ్జా చేశారు. మా ప్లాట్ల లోకి



వెళ్లి అప్రోచ్ రోడ్డును మాకు చూపించాలని శంకరపల్లి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. రూపాయి రూపాయి పోగుచేసుకుని సొంత ఇల్లు కట్టుకోవాలని ప్లాట్ కొనుగోలు చేస్తే కొంతమంది కబ్జాదారులు తమ ప్లాట్ల లోకి వెళ్లే దారిని కబ్జా చేశారని దారి నక్షలో కూడా ఉందని లేఔట్ లో కూడా ఉందని వారు తెలిపారు. తాము గత రెండు సంవత్సరాల నుంచి మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగిన పాలకవర్గం మరియు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. తమకు న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు, ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగాబీజేపీ నేత అందెల శ్రీరాములు యాదవ్ జన్మదిన వేడుకలు..

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోళ్ల పడకల్ బీజేపీ నేతలు..



నమస్తే హైదరాబాద్ :
భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఇప్పలపల్లి శివ ప్రకాష్ రెడ్డి స్వయంగా ఆయనను కలిసి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ: -సమాజానికి సేవ చేయాలన్న మహత్యయంతో ప్రజలతో నిత్యం మమేకమై పని చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్ నాయకత్వం ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. ఆయన జన్మదినం సందర్భంగా ఆయన రాజకీయ ప్రస్థానంలో మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తున్నాము. భవిష్యత్తులో మహేశ్వరం ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయగలిగే నాయకుడిగా మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బీజేపీ కార్యదర్శి బండ భిక్షపతి,కోళ్లపడకల్ బూత్ అధ్యక్షుడు ఆవుల నరేష్,గ్రామ యువ నాయకులు మారేగౌని లక్ష్మిపతి గౌడ్,ఎలుకటి నరేష్,ఆవుల తరుణ్,నాగుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్సీఎల్‌లో ఉత్పత్తి నిలిపివేత

రాష్ట్రరైతాంగానికి అండగా ఉన్న ఆర్ఎఫ్సీఎల్ ఈ నెల 6వ తేది నుంచి ఉత్పత్తి నిలిపివేస్తోంది. వార్షిక మరమ్మతుల కార ణంగా ప్లాంట్‌ను షట్‌డౌన్ చేస్తున్నారు. ఏప్రిల్‌లో షట్‌డౌన్ చేయాల్సి ఉండగా ఉత్పత్తి అవసరాల దృష్ట్యా మే వరకు పొడిగించారు. ప్లాంట్‌లో కీలకమైన హీట్ ట్రాన్స్‌ఫర్ రిఫార్మర్ (హెచ్‌టీఆర్)లో మరమ్మతు, అమ్మోనియా పైప్‌లైన్లు, ఇతర యంత్రాల మరమ్మ తులు చేయనున్నారు. హెచ్‌టీఆర్‌కు సంబంధించి గోద్రేజ్ సంస్థ మెయింటెనెన్స్ పనులు నిర్వహించ నుంది. సుమారు 30 నుంచి 40రోజుల పాటు ఈ మరమ్మతులు జరుగనున్నాయి. జూన్ 6 నుంచి 15వ తేదీలోగా ప్లాంట్‌లో తిరిగి ఉత్పత్తి దశలోకి వచ్చే అవకాశం ఉంది. 25రోజుల్లో షట్‌డౌన్ పూర్తి చేస్తామని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నా సాంకేతికంగా అది సాధ్యమయ్యే పరిస్థితులు లేనట్టుగా తెలుస్తోంది. వర్షాకాల సీజన్ ప్రారంభ సమయానికి కానీ ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది.

వర్షాకాలం ముందు టెన్షన్... రాష్ట్రంలో ఈ ఏడాది వరి, మొక్క జొన్న విస్తీర్ణం పెరగడంతో యాసంగిలో ఎరువుల వాడకం భారీగా పెరిగింది. దీంతో ఆర్ఎఫ్సీఎల్‌పై యూరియా సర ఫరాకు ఒత్తిడి పెరిగింది. గతేడాది ఆర్ఎఫ్సీఎల్‌లో 11.94లక్షల టన్నుల యూరియా ఉ త్పత్తి జరిగితే రాష్ట్రానికే 4.68లక్షల టన్నులు సరఫరా చేసింది. మిగతా యూరియాను ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేశారు. సాధారణంగా తెలంగాణ ప్రభుత్వం వర్షాకాల సీజన్‌కు ముందే ఏప్రిల్ నుంచి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గోడౌన్‌లలో యూరియా నిల్వలను భద్రపరుస్తుంది. బఫర్ స్టాక్‌గా ఈ నిల్వలు రైతుల అవసరాన్ని బట్టి మళ్లీ సరఫరా చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర యూరియా అవసరాల్లో ఆర్ఎఫ్సీఎల్‌నే ఎక్కువగా యూరియా సరఫరా చేస్తుంది. సంస్థ ఉత్పత్తిలో 45శాతం తెలం గాణకే సరఫరా చేస్తున్నారు.

# సర్వీస్ రోడ్ లను వెడల్పు చేయాలి...

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్..



నమస్తే హైదరాబాద్ :
భువనగిరి చెరువు కట్ట నుండి రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వరకు మరియు స్వర్ణగిరి టెంపుల్ నుండి టీచర్స్ కానీ వరకు ఉన్న సర్వీస్ రోడ్డును వెంటనే వెడల్పు చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించి అక్కడ జగరుతున్న ప్రమాదాలను అరికట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం రోజున భువనగిరిలో స్వర్ణగిరి ఆటో యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సభ్యుల జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోలలో ప్రయాణికులు ఎవ్వరు ఎక్కడం లేదని దీనివల్ల ఆటో డ్రైవర్లు తమ పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటికిరాయిలు, ఆటో ఇన్సూరెన్స్, ఇన్స్ టాల్మెంట్ కట్టలేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని అయన విమర్శించారు. 4 లేబర్ కోడ్ లను మరియు 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అందులో ఆటో డ్రైవర్ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలిచింది.

నమస్తే హైదరాబాద్ :
ఘట్కేసర్ మునిసిపల్ మాజీ చైర్పర్సన్ శ్రీ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ సర్వే యావత్? భారతావానికి దిక్సూచిగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ ,కుల సర్వేను నిర్వహించింది. ఈ సర్వే రాష్ట్రంలోని వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ స్థితిగతులను వెలుగులోకి తెచ్చింది. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులు (బీసీ), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని కాంగ్రెస్? సర్కార్ తెలిపింది. రాష్ట్రంలోని వివిధ కులాల మధ్య వెలువడిన అసమానతలను తగ్గించడానికి అనుకూల విధానాలు, అఫెర్మెటివ్ పాలసీలను రూపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్లింది. దేశ స్వాతంత్ర్యం నాటి నుంచి ఎదురు చూస్తున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారి ఆచరించి ఆదర్శనీయంగా నిలిచింది. దేశంలోని వివిధ కులాల సంబంధిత స్థితిగతులను అర్థం చేసుకోవడానికి, తెలంగాణలో నిర్వహించిన విధంగానే దేశవ్యాప్తంగా ఇంటింటి సమగ్ర సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ కుల సర్వేను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ తీర్మానించింది. ఈనేపథ్యంలోనే దేశవ్యాప్తంగా కులగణనపై జోరుగా చర్చ జరుగుతున్న వేళ ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో జనగణనతోపాటు కులగణన కూడా నిర్వహించాలనే సంచలన నిర్ణయాన్ని తీసుకున్నది. రాబోయే జనాభా లెక్కలతో పాటు కులగణన నిర్వహించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇవాళ ప్రధాని



మోడీ అధ్యక్షత రాజకీయ వ్యవహారాల కమిటీ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు వివరాలను కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. 1931లో చివరి సారిగా కుల గణన జరిగిందని, ఆటు తరువాత తెలంగాణలోనే కుల గణన జరగడం విశేషం. రాహుల్ గాంధీ గారి కల సాకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారి కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు కుల గణన పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర కేబినెట్ మంత్రులకు అదేవిధంగా రాహుల్ గాంధీ గారికి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ముల్లి పావని జంగయ్య యాదవ్ , ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.....

## బ్రిడ్జిని పట్టించుకునే నాధుడు లేడా,.... ఇంకెంత మంది ప్రాణాలు తీస్తారు... (భువనగిరి బ్రిడ్జి)-భూక్య సంతోష్ నాయక్




నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్....... మాట్లాడుతూ భువనగిరి నుండి జైదాపూర్ కి వెళ్లే మార్గంలో భువనగిరి వద్ద ఫ్లైఓవర్ నిర్మించడం జరిగింది, అట్టి బ్రిడ్జి పూర్తిగా గుంతల మయంగా, సీకులు పైకి తేలడం జరిగింది, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం అది నిత్యం కూలీలు, రైతులు, పేద ప్రజలు ద్విచక్ర వాహనాల మీద,సైకిల మీద రోజు బోనగిరి కి దినసరి కూలికి వస్తూ ఉంటారు, కనుక రాత్రి సమయంలో ఆ గుంతలు కనిపించక అనేకమంది అందులో పడి ప్రాణాలు కోల్పోవడం తీవ్ర గాయాల పాలవడం జరుగుతున్నదని అన్నారు , పేద ప్రాణాలు అంటే వీళ్ళకి లెక్క లేదా ఇంకా ఎన్ని ప్రాణాలు తీస్తారనీ అన్నారు. ఇప్పటికైనా ప్రయాణికుల సౌలభ్యం కొరకు అట్టి బ్రిడ్జిని మరమ్మతు చేసి మరో ప్రాణం పోకముందే చర్యలు చేపట్టాలని %=దీ% ప్రభుత్వాన్ని అధికారులను కోరారు,

## వడ్డె ఓబన్న ఆశయాలు సాధించాలి.-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ప్రారంభించారు.ర్యాలీలో పాల్గొని ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కుల సోదరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.వడ్డె ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా వుందని ఓబన్న ఆశయాలు సాధించాలన్నారు.ఆలేరు నియోజకవర్గంలో నా గెలుపుకు వడ్డెర సోదరులు ఉయ్యాల వారి నర్సింహా రెడ్డి కి ఎలా తోడుగా ఉన్నారో వడ్డెర సోదరులు కూడా అలా నాకు కృషి చేశారని అన్నారు.

తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న అన్నారు..రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి జీవితాంతం తోడుగా ఉండి అనేక పోరాటాలు చేశాడు వడ్డే ఓబన్న.చేశాడని అన్నారు.. బడుగు బలహీన వర్గాల నుండి ఎదిగిన పోరాటయోధుడు కొనియాడారు..అలాంటి మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన వడ్డే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. వడ్డెర జాతికే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.

## యదేచ్ఛగా అక్రమ వెంచర్ల నిర్మాణం


### అరక ఇంఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దురుసు ప్రవర్తన





నమస్తే హైదరాబాద్ : దర్జాగా నాలాల కబ్జా. అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ సంస్థకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. జాగా కనిపిస్తే పాగా వేస్తున్న అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం. వారి స్వలాభాల కోసం నీరు పారే కాలువలను, వర్షం నీరు వచ్చే నాలాలను సైతం వదిలిపెట్టడం లేదు. కాలువలు, నాళాల పక్కన భూమిని కొనుగోలు చేయడం, వాటిని పూడ్చి కబ్జా చేయడం అలవాటుగా మార్చుకున్న అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ. ఇంత జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం సిద్ధలూరు గ్రామంలో సర్వేనెంబర్ 148,162,208 గల సర్వే నెంబర్లలో సుమారు 22.35 ఎకరాల భూమిలో అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నాలాను పూడ్చివేసి అక్రమంగా వెంచర్ నిర్మిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అయితే నాలా పారే నీటి కాలువలను అరక ఇన్ఫ్రా సంస్థ అధికారుల అండదండలతో కబ్జా చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలా సమీపాన ఉన్న భూములను కొనుగోలు చేసి నాలాను ఆక్రమిస్తున్నారు. వరద నీరు వెళ్లడానికి చిన్న పైపులైన్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో వర్షపు నీరు పోవడానికి దారి లేక వర్షాకాలం వస్తే రోడ్లపైనే నీరు పాడుతుంది. దీంతో రాకపోకలు కొనసాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతుంటారని గ్రామస్తులంటున్నారు. కాలువలను కబ్జా చేయడంతో పాటు స్థానిక గ్రామ కార్యదర్శుల, జిల్లా అధికారుల అండదండలతో ఇదేచ్ఛగా అక్రమ వెంచర్లను నిర్మిస్తున్నారు. దీనిపై స్థానిక గ్రామవాసులు గ్రామ పెద్దలు చుట్టుపక్కల భూమి గలవారు అధికారులకు ఫిర్యాదు చేసిన అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి నోటీసులు కూడా జారీ చేయడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వికారాబాద్ మండలంలో ఎక్కడపడితే అక్కడ నాళాలు కబ్జాలకు గురవుతున్న అధికారులు నిద్రమత్తు వీడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పత్రికలలో కబ్జాలపై వార్తలు ప్రచురితం కాగానే ఇరిగేషన్ అధికారులు, కార్యదర్శిలు, హడావిడి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లాలో నాళాలు కబ్జాకు గురవుతుంటే భూగర్భ జలాలు అడుగంటి భవిష్యత్ తరాలకు నీరు లేకుండా పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నాళాలు కబ్జా చేసిన అరక ఇన్ఫ్రా ప్రైవేట్ సంస్థ, మరియు జిల్లాలో నాలాలను కబ్జా చేసి వెంచర్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా మండల ప్రజలు కోరుతున్నారు.

## మేడ్చల్ ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం?





నమస్తే హైదరాబాద్ : మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డుపై సాయంత్రం ఈరోజు ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పో యారు.మరో నలుగురు తీవ్రంగా గాయపడట్టు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.....మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర పరిధిలోని ఓఆర్ఆర్ పై బీదర్ నుంచి హైదరా బాద్ వస్తున్న కారు.. ఓ భారీ కంటైనర్ ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు సీట్లో కూర్చున్న యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా..

వెనుక సీట్లో కూర్చున్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని గాయ పడిన వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన వారిలో మరొకరి పరిస్థితి కూడా విషమంగానే ఉ న్నట్టు వైద్యుల సమాచారం.


అయితే ఈ ఘటనలో మరణించిన ఇద్దరు.. హైదరాబాద్ లోని మేడి పల్లికి చెందిన యశ్వంత్, బోడుప్పల్ కు చెందిన చార్లెస్ గా పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీస్తున్నారు.

## ఆలేరులో ఆదివారం రాత్రి భారీ వర్షం..



నమస్తే హైదరాబాద్ : ఆలేరులో ఆదివారం రాత్రి ఒక్కసారిగా భారీ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది.దీంతో జనజీవనం స్తంభించింది. పలు చోట్ల వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. అకాల వర్షంతో చిరువ్యాపారులు, అన్నదాతలు అవస్థలు పడ్డారు. కల్లాల్లో ధాన్యం తడవడంతో ఆరుగాలం పండించిన పంట నీటి పాలైందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## చెక్ డ్యాం వద్ద ప్రమాదం...



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక నుండి బైరం నగర్ మధ్య ఉన్న బిక్కేరు వాగుపై చెక్ డ్యాం వద్ద ప్రమాదం జరిగింది. స్థానికులు వివరాల ప్రకారం డ్యాం నిర్మాణంలో నిమగ్నమైన కూలీలను, నిర్మాణానికి సంబంధించిన ఓ భారీ వాహనం అదుపుతప్పి పనిచేస్తున్న కార్మికులను ఢీకొట్టింది. ప్రమాదంలో రఫిక్, భాగ్యలక్ష్మి కి గాయాలు కాగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కి తరలించారు. కార్మికులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సినిమా




## ఉమ్మడి నల్లగొండ జిల్లా దర్శకులకు 'ఫాల్కే' అవార్డు..

తెలుగు చిత్ర సీమలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కత్తి కాంతారావు, ప్రభాకర్ రెడ్డి వంటి తారలు ఎందరో మెరిశారు. ప్రస్తుతం కూడా ఎంతోమంది కళాకారులు పలు రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారు. తాజాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఇద్దరు సినీ దర్శకులు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికయ్యారు.ఇటీవల కాలంలో తెలుగు చిత్ర సీమలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కళాకారులు రాణిస్తున్నారు. 24 క్రాఫ్ట్ లలో తమకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన యాట సత్యనారాయణ దర్శకుడిగా తన ప్రతిభను నిరూపించుకున్నాడు. తెలంగాణలో జరిగిన రజాకార్ల దుశ్చర్యలపై, సాయుధ రైతాంగ గెరిల్లా పోరాటంపై రూపొందిన చిత్రానికి యాట సత్యనారాయణ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను భువనగిరి చెందిన బీజేపీ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు. మొదటి సారి దర్శకత్వం వహించిన వారి కేటగిరీలో యాట సత్యనారాయణ ఓ స్వచ్ఛంద సంస్థ ఇచ్చిన దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారానికి ఎంపికయ్యారు.యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన బడుగు విజయ్‌కుమార్ కూడా అవార్డు దక్కింది. స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా భూదాన్ పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్‌కుమార్ 'యూనిటీ ది మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్' డాక్యుమెంటరీ చిత్రానికి ఉత్తమ దర్శకుడి కేటగిరీలో దాదాసాహెబ్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఢిల్లీలో జరిగిన దాదా సాహెబ్ ఫాల్కే15వ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 200 చిత్రాలను ప్రదర్శించగా 25 చిత్రాలు వివిధ కేటగిరీలలో అవార్డుకు ఎంపికయ్యాయి. అందులో ఉత్తమ దర్శకులుగా యాట సత్యనారాయణ, బడుగు విజయ్‌కుమార్ ఎంపికయ్యారు. ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌లో యాట సత్యనారాయణ, బడుగు విజయ్‌కుమార్ అందుకున్నారు.




## ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ పండు తింటే అంతా సెట్ అయిపోతుంది..!



ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సాఫీగా పనిచేస్తుంది. పపైన్ ఎంజైమ్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. తద్వారా ప్రేగు కదలికలు మెరుగుపడి వ్యర్థాలు తేలికగా బయటకు వెళ్ళిపోతాయి. ఇది శరీరం సహజమైన శుద్ధి ప్రక్రియకు తోడ్పడుతుంది. రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది.భోజనం చేసిన తర్వాత కడుపు ఉబ్బరంగా అనిపించడం లేదా బరువుగా ఉండటం వంటి సమస్యలతో మీరు ఇబ్బంది పడుతుంటే, బొప్పాయిని తీసుకోవడం వల్ల మంచి ఉపశమనం లభిస్తుంది. బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ మనం తీసుకున్న ఆహారంలోని ప్రోటీన్‌లను సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. దీని ఫలితంగా ఆహారం తేలికగా జీర్ణమవుతుంది. కడుపులో అసౌకర్యం తగ్గుతుంది.అంతేకాకుండా రోజును బొప్పాయితో ప్రారంభించడం వల్ల మలబద్ధకం, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో బొప్పాయిని తీసుకోవడం జీర్ణవ్యవస్థను శుభ్రపరచడానికి, ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడుతుంది.బొప్పాయి చర్మానికి కావలసిన అనేక పోషకాలను కలిగి ఉంది. విటమిన్ సి, బీటా కెరోటిన్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు బొప్పాయిలో పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మెరుగు పరచడంలో సహాయపడతాయి. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. దీర్ఘకాలంలో చర్మం మెరిసేలా తయారవుతుంది.బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఒక్కసారి తినడం వల్ల రోజుకు అవసరమైన విటమిన్ సి మోతాదుకు మించిన శాతం లభిస్తుంది. ఇది శరీరాన్ని వ్యాధుల నుంచి కాపాడుతుంది. అనారోగ్యాలు ఎక్కువగా ఉన్నా కూడా మీరు ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుంది.బొప్పాయి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఫోలేట్, పొటాషియం, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో ఉండటం వల్ల రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా బొప్పాయిలో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని మంటను తగ్గించడమే కాకుండా కాలేయానికి కూడా శక్తినిస్తాయి. ఒకవేళ మీకు తరచుగా అలసటగా అనిపిస్తే బొప్పాయిని తీసుకోవడం ఒక సహజమైన, ప్రభావవంతమైన పరిష్కారంగా పనిచేస్తుంది. తక్షణ శక్తిని అందించి మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచుతుంది.బొప్పాయి తీపిగా ఉన్నా గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచదు. దీని వల్ల ఎక్కువసేపు తిన్నట్లే అనిపిస్తుంది. మధ్యాహ్నం ఆకలి ఎక్కువగా ఉన్నప్పుడు బొప్పాయిని తినడం వల్ల తక్షణమే ఆకలి తగ్గి తినాలనే కోరిక తగ్గుతుంది.ప్రతి పండును ఖాళీ కడుపుతో తినడం మంచిది కాదు. బొప్పాయి మృదువుగా ఉండడం వల్ల ఇది సులభంగా జీర్ణమవుతుంది. కడుపు సమస్యలు ఉన్నవారికి కూడా ఇది అనుకూలంగా ఉంటుంది. బొప్పాయి తినడం ద్వారా ఉబ్బరం వంటి అసౌకర్యాలు తగ్గే అవకాశం ఉంది. ఉదయం లేచిన వెంటనే ఖాళీ కడుపుతో పండిన బొప్పాయిని తినాలి. టీ తాగే ముందు లేదా మరేదైనా తినే ముందు కనీసం 30 నిమిషాలు గ్యాప్ ఇవ్వాలి. ఇది శరీరానికి అవసరమైన శుభ్రత, జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇలా బొప్పాయి తినడం ద్వారా ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది.

## మీ కారు కూడా ఎక్కువ ఇంధనం వినియోగిస్తుందా?




ఈ రోజుల్లో పెట్రోల్, డీజిల్ కాకుండా ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను కూడా ఎంచుకుంటున్నారు. ప్రజలు %జుఎ%లను ఆశ్రయిస్తున్నారు. చాలా మంది ఇప్పటికీ పెట్రోల్, డీజిల్ వాహనాలపై ఆధారపడి ఉన్నారు. చాలా సార్లు వాహనాలకు ఎక్కువ ఇంధనం అవసరం కావడం ప్రారంభమై మైలేజ్ తగ్గడం తరచుగా కనిపిస్తుంది. వాహనాలు ఎందుకు ఎక్కువ పెట్రోల్, డీజిల్‌ను వినియోగిస్తాయో, తక్కువ మైలేజీని ఇస్తాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయి. మీ కారు కూడా తక్కువ మైలేజీని ఇస్తుంటే దానికి గల కారణాలను తెలుసుకోండి.పాత ఇంజిన్: మీ వాహనం ఇంజిన్ పాతదైతే, దాని మైలేజ్ తక్కువగా ఉండవచ్చు. కొన్నిసార్లు పాత ఇంజిన్లలో కూడా సమస్యలు వస్తాయి. దీనితో పాటు పిస్టన్, రింగులు, సిలిండర్ అరిగిపోవడం వల్ల కూడా మైలేజ్ తగ్గుతుంది. ఇంజిన్ నిర్వహణ చాలా ముఖ్యం, దానిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి.

నాణ్యత లేని ఇంధనం:మీరు నాణ్యత లేని ఇంధనం ఉపయోగిస్తే అది మైలేజీని కూడా ప్రభావితం చేస్తుంది. అందువల్ల మీరు ఆయిల్ నింపినప్పుడల్లా, దాని నాణ్యత బాగుందని నిర్ధారించుకోండి. తద్వారా ఇంజిన్ కూడా ప్రయోజనం పొందుతుంది.డ్రైవింగ్ అలవాట్లు: మీరు అధిక వేగంతో డ్రైవ్ చేస్తే అది ఇంజిన్‌పై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఇంజిన్‌కు ఎక్కువ ఇంధనం అవసరమవుతుంది. మైలేజ్ తగ్గుతుంది. ఇది కాకుండా మీరు పదే పదే బ్రేకులు వేస్తే లేదా వేగాన్ని తగ్గించి పదే పదే వేగాన్ని పెంచితే, అది మైలేజీపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

పరిష్కారం ఏమిటి?మీ వాహనం మైలేజీని పెంచుకోవాలనుకుంటే ఇంజిన్‌ను క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. అలాగే అధిక వేగంతో డ్రైవింగ్ చేయడాన్ని నివారించండి. ఇది కాకుండా మీరు నూనె నింపినప్పుడల్లా నూనె నాణ్యత అధిక స్థాయిలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించండి.

## విరాట్ కోహ్లీ వల్లే నా కొడుకు కెరీర్ ఇలా అయింది






మే 3న చెన్నై సూపర్ కింగ్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయంలో ఫాస్ట్ బౌలర్ యష్ దయాల్ కీలక పాత్ర పోషించాడు. చివరి ఓవర్‌లో సీఎస్‌కే గెలవడానికి 15 పరుగులు అవసరం.. బెస్ట్ ఫినిషర్‌గా పేరుగాంచిన ధోనీ స్ట్రైక్‌లో ఉండగా, నాన్-స్ట్రైక్‌లో జడేజా ఉన్నాడు. అయినప్పటికీ చెన్నై గెలవలేకపోయింది. అందుకు కారణం యష్ దయాల్. గత సీజన్‌లో కూడా యశ్ దయాల్ సీఎస్‌కేపై ఇలాంటి ప్రదర్శనే ఇచ్చాడు. గత సీజన్ మ్యాచ్‌లో ధోనీ, జడేజా క్రీజులో ఉన్నప్పటికీ చివరి ఓవర్‌లో 17 పరుగులు కొట్టేలేకపోయారు. ఇన్‌ఫ్యాక్ట్ దయాల్ కొట్టనివ్వలేదు. ఒకప్పుడు 5 బంతుల్లో 5 సిక్సర్లు ఇచ్చి ఒక బ్యాడ్ రికార్డును తన పేరిట లిఖించుకున్న యష్ దయాల్ ఇప్పుడు ఆర్సీబీకి బిగ్ అసెట్‌గా మారాడు. దయాళ్ లో ఈ మార్పుకు విరాట్ కోహ్లీ కారణమని దయాళ్ తండ్రి అంటున్నారు.దయాళ్ కెరీర్‌ను కోహ్లీ మార్చాడు.. యష్ దయాల్ ప్రదర్శన గురించి అతని తండ్రి మాట్లాడుతూ.. 'విరాట్ కోహ్లీ వల్లే నా కొడుకు ఈరోజు స్వేచ్ఛగా ఆడుతున్నాడు. జట్టు విజయంలో అతను కీలక పాత్ర పోషిస్తున్నాడు. విరాట్ కోహ్లీ నా కొడుకు ఆర్‌సిబిలో చేరినప్పటి నుండి అతనితో నిరంతరం మాట్లాడుతున్నాడు. కోహ్లీ తరచుగా దయాల్‌ను తన గదికి పిలిచి మాట్లాడుతుంటాడు. చాలా సార్లు, అతనే స్వయంగా యష్ గదికి వెళ్లి ఆట గురించి వివరిస్తాడు. "నేను మీతో ఉన్నాను, చింతించకండి, తప్పులు చేయండి కానీ వాటి నుండి నేర్చుకుని ముందుకు సాగండి" అని కోహ్లీ దయాల్‌కు సలహా ఇచ్చాడని యష్ దయాల్ తండ్రి పేర్కొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 05-05-25 (4).pmd 8 5/5/2025, 2:01 AM